

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 4 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# కల్వకుంట్ల కుంపట్ల వివాదంలో లాగొద్దు

- పాలమూరు జిల్లా అభివృద్ధికి ఇరిగేషన్ విద్య ప్రాధాన్యత
- బ్రహ్మోస్ మిసైల్ పరిశ్రమతో ఉపాధి అవకాశాలు
- ప్రతి తాలూకాలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్
- భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా నష్టపరిహారం
- మహబూబ్‌నగర్‌కు త్రిపుల్ ఐటి మంజూరు
- మూసాపేట మండలం బహిరంగసభలో సీఎం రేవంత్ రెడ్డి







**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్:** పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న కల్వకుంట్ల కుటుంబం వాటా పంపిణీలో తేడాలు వచ్చి ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటున్నారని ఈ వివాదంలో తనను లాగొద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. కేసిఆర్ కూతురు కవిత ఆరోపించినట్లుగా హరీష్‌రావు, సంతోష్ రావుల వెనుక తాను ఉన్నానని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. అంత సమయం తనకు లేదని దయచేసి ఈ వివాదంలో తనను లాగొద్దని కోరారు. గతంలో ప్రజాఆదరణ ఉన్న జనాతపార్టీ కనుమరుగైంది, తెదేపా పరిస్థితికూడా ఇదే విధంగా ఉందని చెబుతూ బిఆర్ఎస్ పార్టీ కాలం చెల్లిన పార్టీ చేసిన పాపాలకు మూల్యం చెల్లించాల్సిదేనన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపన ప్రారంభోత్స వాలు జరిపిన అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.




దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ముఖ్యమంత్రి మాట్లాడుతూ సుదీర్ఘ విరామం తరువాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సీఎం పదవీ అవకాశం వచ్చిందని దీనిని అవకాశంగా తీసుకొని జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. మంత్రివర్గ సహచరులు ఎవరు ఏమనుకున్నా మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి పెద్దపీట వేస్తానన్నారు. ఈ జిల్లా ప్రజల బ్రతుకులు మారాలంటే ఇరిగేషన్ విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తా అన్నారు. 2014లో జి.వో.నెం.69 ప్రకారం మక్తల్, నారాయణపేట్, కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు కృషిచేస్తే అప్పట్లో కేసిఆర్ ఈ జివోని తొక్కిపెట్టారు. దీంతో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. కల్వకుర్తి నెట్టెంపాడు భీమా కోయిల్‌సాగర్ ప్రాజెక్టులతో పాటు మక్తల్, నారాయణపేట్, కోడంగల్ ఎత్తిపోతల పథకానికి ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తానన్నారు. ఈ పథకం కింద భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా నష్ట పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి శ్రీహరి, జిల్లా కలెక్టర్, నారాయణపేట ఎమ్మెల్యే కలిసి భూ నిర్వాసితులను ఒప్పించారని ఆయాన కోరారు. విద్య అభివృద్ధిలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి త్రిపుల్ ఐటి క్యాంపస్ మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా అన్ని నియోజకవర్గాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లను ఏర్పారు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సాంకేతిక విద్య ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వం ఆదిశగా ముందడుగు వేసింది. దేవరకద్ర నియోజకవర్గంలో బ్రహ్మోస్ మిసైల్ పరిశ్రమను నెలకొల్పడంవల్ల వేలాదిమందికి ఉద్యోగ ఉపాధిఅవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్తితులు ఎలా ఉన్నా విద్యా, ఇరిగేషన్ రంగాలకు ప్రధాన్యత కల్పిస్తామన్నారు. పాలమూరు యూనివర్సిటీ పేరుకు మాత్రమే ఉందని అప్పటి పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఇంజినీరింగ్, లా కళాశాలను మంజూరు చేసి పి.యు.కు పెద్దఎత్తున నిధులు కేటాయించినట్లు తెలిపారు.

మిగతా 2లో

## శ్రీపురం పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### - మధ్యాహ్న భోజన నాణ్యతపై కలెక్టర్ ఆరా

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా మండలకేంద్రం లోని శ్రీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భనలో ఆయన పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. భోజనం నాణ్యంగా ఉందా? మెనూ ప్రకారం ప్రతిరోజు సరైన వంటకాలు అందుతున్నాయా? అని విద్యార్థులను ప్రశ్నించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు కొనసాగుతున్న ఉన్నత లక్ష్యాలపై జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడితో ఆరా తీశారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రానున్న వార్షిక పరీక్షలకు ఇప్పటినుండే విద్యార్థులను సంసిద్ధం చేసేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఉన్నతి లక్ష్యాలను అధిరోధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలతో విద్యార్థుల బోధన అభ్యసనాలను మరింతగా అభివృద్ధి పరచాల ని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. తరువాత కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, "ఉన్నత చదువులు చదివి పెద్దస్థాయికి ఎదగాలంటే విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ముందుకు సాగాలి" అని సూచించారు. పాఠశాల విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, మంచి విలువలు, నైపుణ్యాలు కూడా అలవర్చుకోవాలని విద్యార్థులకు స్పష్టంగా చెప్పారు. క్రమశిక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా విద్యార్థుల



అభివృద్ధికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి ఎప్పుడూ తాము అందుబాటులో ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలు, అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పాఠశాలకు విద్యార్థులు ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలని పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయ్య కుండా తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారి వివరాలను తల్లిదండ్రులకు వెల్లడించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణ - వికారాబాద్ రైల్వే పనులు వెంటనే చేపట్టాలి

### - రైల్వే బోర్డు సమావేశంలో ఎంపి.డికె.అరుణ



**నారాయణ పేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కృష్ణ బివికారాబాద్ రైల్వేలైన్ పనులు వెంటనే చేపట్టాలని పాలమూరు ఎంపి డికే.అరుణ రైల్వే అధికారులను ఆదేశించారు. బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో తెలుగు రాస్ట్రాల ఎంపీలతో జరిగిన సౌత్ సెంట్రల్ యూ జర్స్ కన్సల్టేటివ్ హైలెవల్ సమావేశంలో ఆమె పాల్గొని ఉమ్మడి పాలమూరు జిల్లా రైల్వే ప్రాజెక్టులను ప్రస్తావిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపి అరుణ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో, పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలను మీటింగ్‌లో ప్రస్తావించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లరు.ఎంపీ. అరుణమ్మ ఇచ్చిన ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన అధికారులు, బోర్డు పరిశీలన తర్వాత అమలు చేస్తామని తెలిపారు. కృష్ణా - వికారాబాద్ రైల్వే లైన్ పనుల్లో పురోగతి పై ఆరాతీసి త్వరగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రయాణికుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని కాచిగూడ - రాయచూర్ వెళ్లే రైలు సమయాన్ని మరింత ముందు వచ్చేలా చూడాలని సూచించారు. అయినాపూర్ - చేగుంట వెళ్లే రూట్లో ఎన్ఐ ఆర్వోబి, మహబూబ్‌నగర్ మూతినగర్‌తో పాటు చాలా చోట్ల ఆర్వోబిలలో నీళ్లు నిండుతున్నాయి పరిష్కారం చూపాలనీ అన్నారు. మక్తల్ నియోజకవర్గం కృష్ణ రైల్వేస్టేషన్లో చెన్నై -ముంబై (ఎస్‌పిఎఫ్) రైలు ఆపాలని ప్రతిపాదించారు. అందుకు ప్రత్తిపాదనలు పరిశీర్లిస్తామన్న రైల్వే అధికారులు తెలిపారు.

## కల్వకుంట్ల కుంపట్ల వివాదంలో లాగొద్దు

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ – బెంగళూరు జాతీయ రహదారి కారిడార్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, ఎస్.జి.డి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ సర్జిత్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పత్తి మీద సుంకాలు ఎత్తివేయడం మన దేశ రైతాంగానికి నష్టం

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా దామరగిద్ద తహసీల్దార్ కార్యాలయం ముందు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.దేశ వ్యాప్తంగా రైతాంగం గత పదకొండు సంవత్సరాల కాలంలో పంటలకు పెట్టుబడులు పెరిగి గిట్టుబాటు ధర రాక పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక ఏ ఏటాకు ఆ ఏటా అప్పులు పెరిగి వ్యవసాయాన్ని వదిలుకొనే పరిస్థితి నెలకొందని వ్యవయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్ లకు లక్షల కోట్లు ఋణ మాఫీ చేస్తూ అప్పుల ఊబిలో ఉన్న ఒక్క రైతుకు కూడా ఈ పదకొండు సంవత్సరాల కాలంలో కేంద్ర బీజేపీ మోదీ ప్రభుత్వం మాఫీ చేయలేదని అన్నారు. దామరగిద్ద మండల తహసీల్దార్ తిరుతయ్య కు వినతి పత్రం అందించారు. అంజిలయ్య గౌడ్,జోషి,అరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంధ్యారానికిపి ఎచ్డి పట్టా



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** ఎంసంధ్య రాణిఐటీ కంపెనీల ఉద్యోగుల నిలుపుదలలో ప్రేరణయొక్క ప్రభావం అనే అంశం పైన చేసిన పరిశోధనకు పిఎచ్డి పట్టా పొందారు. బుధవారం పియు వీసీ సంధ్యారానికి పట్టా అందజేశారు. సంధ్యారాణి కస్తూర్బా డిగ్రీ కళాశాల హైదరాబాదులో అసిస్టెంట్ ప్రొఫెసెర్ కామర్స్ అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పరిశోధనను పర్యవేక్షకురాలు డా అనురాధ రెడ్డి ,బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మెన్ ప్రో శ్రీనివాసులు ,డా ప్రవీణ పరీక్షల నియంత్రణ అధికారి, వీసీ శ్రీనివాస్,రిజిస్ట్రార్ రమేష్ బాబు, డా రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. పాలమూర్ విశ్వ విద్యాలయ నుండీ యూజీసీ నెట్ క్వాలిఫికేషన్‌తో 2017లో పిఎచ్‌డిలో చేరిన ఆమె తన పరిశోధనను పోర్టు చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సెంట్ అనస్ మహిళా కళాశాలలో డిగ్రీ,పూర్తి చేశారు. భారతీయ విద్యా భవన్‌లో ఎంబిఎ పట్టా పొందారు.పరిశోధనలోభాగంగా జాతీయ ,అంతర్ జాతీయ జర్నల్ లో పలు పరిశోధన పత్రాలను ప్రచురించారు. తనకు సహకారం అందించిన తన భర్త జి ఎస్ శ్రీకాంత్ యాదవ్, కుమారుడు జి రోహన్ యాదవ్,కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేక కుళ్ళు

### - మాజీ ఎంపీపీ బండ పర్వతాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని మాజీ ఎంపీపీ బండ పర్వతాలు అన్నారు, మండల కాంప్లెక్స్ కార్యాలయంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాట్లాడుతూ నియోజకవర్గంలో మండలాల్లోని కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఇటీవల బీ ఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై మాజీ ఎమ్మెల్యే జీర్ణించు కోలేక పోతున్నారని ఆరోపించారు, మాజీ ఎమ్మెల్యే అభిమానానికి వదిలేస్తున్నామని చెప్పారు, రాను స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ దక్కేపరిస్థితి లేదన్నారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు బి చ్చిరెడ్డి మాజీ ఎంపిటిసి బొప్పల్లి నిరంజన్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తిరుపతయ్యకాంగ్రెస్ యువ నాయకులు ఎం రాజు కిరణ్ మల్లేష్ జిలాని రాము మల్ల చారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతులు పడిగాపులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు,యూరియా కోసం రైతులు మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం దగ్గర వివిధ గ్రామాల నుండి మంగళవారం రాత్రి వర్షం కురుస్తున్న పడిగాపులు కాశారు. బుధవారం ఉదయం భారీ సంఖ్యలో రైతులు సహకార సంఘం కార్యాలయానికి చేరుకొని బారులు తీరారు. కాగా ఒక్క రైతుకు రెండు బస్తాల చొప్పున 450మందికి అందించగా,చాలామంది రైతులకు యూరియా బస్తాలు లభించక నిరాశతో వెళ్లిపోయారు.

## నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లె తాండలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని నీటి గుంతలో పడి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. మృతులు %–% పునియ నాయిక్, జయమ్మ దంపతుల కుమారులు అభి (5), ఆకాశ్ (4) గా గుర్తించారు. గ్రామస్థుల ప్రకారం, జయమ్మ కుటుంబం కొంతకాలంగా హైదరాబాద్‌లో నివాసముంటూ తమ గ్రామంలో నిర్వహించే గణపతి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చారు బుధవారం పిల్లలు ఆడుకుంటూ ఉండగా అనుకోకుండా నీటి గుంతలో జారిపడి మునిగిపోయారు. దీంతో చిన్నారులను జిల్లాఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటనతో తిమ్మారెడ్డి పల్లె తాండలో తీవ్రవిషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరై విలపించారు. చిన్నారుల మృతితో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.

## ఉల్లాసంగా...ఉల్లాస్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నేటి సమాజంలో అందరికీ విద్య రావాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఉల్లాస్'అనే కార్యక్రమాన్ని 15ఏళ్లు పైబడిన వయోజనుల అందరికీ విద్యను అందించే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిన ప్రాయోజిత పథకం, బుధవారం' 'ఉల్లాస్" మండల కేంద్రంలోనూ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలోని అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయులకు, ఐకెపి సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ తరగతులు ఉల్లాసంగా నిర్వహించడం జరిగింది. నవాబుపేట మండలానికి 4200మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంఈఓ నాగ్యా నాయక్,ఎంపీఓ గోవింద్ రెడ్డి, మండల పరిధిలోని అన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాధిర్యాల్ గణపయ్యకు ప్రత్యేక పూజలు

**మహమ్మదాబాద్ మెజర్‌న్యూస్:** గత ఎనిమిది రోజులుగా కొలువైన ఉన్న గణపయ్యకు బుధవారం మండలంలో ఆయా గ్రామాలలో గణేష్ మండపాల దగ్గర అన్నదానాలు ఉండ్రాల పైసాలతో నైవేద్యాలతో భక్తులు గణపతికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా యువతి యువకులు కలిసి కోలాటం దాండియా పాటలకు గ్రామస్తులు కలిసి ఆటలలో ఉత్సాహం చూపిస్తారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదనం మహమ్మదాబాద్ మండల పరిధిలో గాధిర్యాల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులంతా కలిసి గణేష్ మండపం దగ్గర అన్నదనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు యువకులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ఇప్పటూరులో వైద్య సిబ్బంది పర్యటన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల వైద్యాధికారి డా.శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలో మండల ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది బుధవారం గ్రామంలో పర్యటించి జ్వరం సర్వేలను, 60 కుటుంబాలను సందర్శించి అనుమానితులకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. మండల ప్రాథమిక వైద్య కేంద్రం సూపర్వైజర్ జయశీల, శరభలింగం, జానకిరామ్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కల్పన, ఏఎన్ఎం వసుంధర, రజిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



**మదనపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండల కేంద్రంలోని గోవింద హల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. లేవు కదా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై గోవింద హల్లి సమన్వయ కమిటీ ఇన్చార్జి శాంతన్న, మాజీ సర్పంచ్ వాకిటి సత్యం వీకే.వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జి మల్లేష్ బిజెపి, జి రమేష్ బిజెపి, నరేందర్ రెడ్డి బిజెపి, వాకిటి శివ బిజెపి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండలంలోని సాతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు బుధవారం కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి యువసేన నాయకులు ఆరెపల్లి అర్జున్ యాదవ్,మాజీ సర్పంచ్ కోళ్ల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ నారాయణరావు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేస్తాం - ఎమ్మెల్యే



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేస్తామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొల్లూరు గ్రామం నుండి బట్టోనిపల్లితండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,ఏఎంసీ చైర్మన్ హరలింగం, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,వాసు యాదవ్, ఖాజా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

### - ముగ్గురు పిల్లలతో గత నెల 30 తేదీన ఇంట్లో చెప్పకుండా వెళ్ళిన గుప్త వెంకటేశ్వర్లు



**వెల్దండ. మేజర్ న్యూస్.** కుటుంబ కలహాల కారణంగా ముగ్గురు పిల్లలతో బైక్ పై బయటకు వచ్చిన ఓతండ్రిఅనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ విషాద ఘటన బుధవారం తెల్లవారుజామున మండల పరిధిలోని పెద్దాపుర్ గ్రామ శివారులోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి బూర కుంట సమీపంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే మృతుడు .ప్రకాశం జిల్లా ఎర్రగుంట్ల పాలెం మండలం బోయలపల్లి గ్రామానికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు (35)గా గుర్తించారు. వెంకటేశ్వర్లు, భార్య దీపికతో జరిగిన గొడవల నేపథ్యంలో, పెద్ద కుమార్తె మోక్షిత 8. చిన్న కూతురు వర్షిణి (6) కుమారుడు శివధర్మ (4)లను తీసుకొని బైక్‌పై ఇంటిని వదిలి వెళ్లాడు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా డిండి ప్రాజెక్టు పరిసరాల్లో మూడు రోజులుగా తిరుగుతున్నట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. అయితే అతని వెంట ఉన్న ముగ్గురు పిల్లల ఆచూకీ ఇప్పటివరకు తెలియలేదు.గత నాలుగు రోజులుగా హాజీపూర్. డిండి పరిసరాల్లోనే తిరిగినట్లు సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. కాగా బుధవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో మండలం పరిధిలోని పెద్దాపుర్ గ్రామ శివారులో విగతజీవిగా పడి ఉండడం తన పక్కనే పురుగుల మందు డబ్బా కనిపించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లుగా ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. కానీ తన వెంట వచ్చిన ముగ్గురు చిన్నారులు పరిస్థితి ఏంటని పోలీసులు ఆరా తీస్తున్నారు. మొదటగా చిన్న కుమార్తె కుమారుడిని హాజీపూర్ వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో వదిలి పెట్రోల్ పోయించుకొని వస్తామంటూ విడిచి వెళ్లినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు కానీ పెద్ద కుమార్తె వెంటబెట్టుకొని వచ్చిన తాను కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. భార్య దీపిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాశం జిల్లాలో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. స్థానిక పోలీసులు కూడా కేసు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## రైతులు వేసిన పంటలను నమోదు చేసుకోవాలి : ఏఈఓ ముజీబ్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని బాచారం, పెద్దకొత్తపల్లి, జొన్నలగూడ గ్రామాల రైతులు పంటలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఏఈఓ ముజీబ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు పెద్దకొత్తపల్లి గ్రామంలో ఆయన స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి, రైతులు వేసిన పంటలను నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించి తమ తమ పంటలను సంబంధిత ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు స్పింక్లర్ సెట్లను అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం మహాదేవపూర్ గ్రామంలో బుధవారం రైతులకు స్పింక్లర్ సెట్లను టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం ఏర్పడ్డ ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వం అని రైతులు ఎవరు కూడా ఇబ్బంది పడకూడదని చిన్న, సన్నకారు రైతుల కోసం సబ్సిడీ ద్వారా స్ప్రింక్లర్ సెట్లను అందజేయడం జరిగిందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి , గ్రామ తాజా మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాసన్న యాదవ్, తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు మైలారం, ఉపాధ్యక్షులు మాశన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, గ్రామ పెద్దలు పర్వత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఇమ్మడి సైదులు, లక్ష్మయ్య గౌడ్, మాధవయ్య యాదవ్, బాల గౌడ్, నరసింహ యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు ధర్నా



**గోపాలపేట మేజర్న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలో సింగల్ విండో కార్యాలయం ముందు రైతులు యూరియా కోసం ఆర్ అండ్ బి రోడ్డు పైన ధర్నా నిర్వహించారు వినూత్నంగా రైతులు చీర కట్టుకొని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ధర్నాకు టిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు ఇందిరమ్మ ఇల్లు అడగలేదని 2500 రూపాయలు పెన్షన్ అడగలేదని వర్షాకాలం సన్న వడ్లు నాటుకోమని ప్రభుత్వం చెప్పిందని కానీ యూరియా ఇవ్వడం లేదని రైతుల ఆవేదన వ్య క్తం చేశారు వేసిన పంటల అదును దాటిపోవడంతో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు పంటల దగ్గర ఉండాల్సిన రైతులు ఎరువుల దుకాణాల ముందు వడిగాపులు కాస్తున్నట్లు తెలిపారు యూరియా వస్తుందని విషయం తెలవడంతో బుధవారం ఉదయం నుండి రైతులు లైన్ లో నిలిచి ఉన్నారు వ్యవసాయ అధికారి కరుణ శ్రీ ఏఈఓ నాగరాజు పోలీసులు రైతులను ధర్నా ను విరమింప చేశారు

## వరదలు వచ్చి 16 ఏళ్లకు కావస్తున్న మరమ్మతుకు నోచుకోని డ్యాం రోడ్డు



**రాజోలి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన రాజోలిలో ఉన్న సుంకేసుల రిజర్వాయర్ వైపు వెళ్లే రోడ్డు 2009 వరదల కారణంగా మొత్తం మట్టి కట్టతో సహా కొట్టుకుపోయింది కాగా ఈకొద్ది రోడ్డు మాత్రమే మిగిలింది మట్టి కట్టను కట్టారు కానీ రోడ్డు మాత్రం వదిలేశారు రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు పడివర్షం వస్తే నీటి చెరువులను తలపించేలా ఉంటాయి రాజోలి నుండి డ్యాం రోడ్డుకి వెళ్లాలంటే ఈ రోడ్డు మీద నుంచి వెళ్లాలి వేరే గత్యంతరం లేక వాహన దారులు నానా అవస్థలు పడుతూ వెళ్తున్నారు గణపతి నిమజ్జనాల సమయంలో రాజోలి ఎస్ఐ గుంటలకు మట్టి వేయించారు కానీ మళ్ళీ వర్షం వస్తే గుంతలు పడతాయి కాబట్టి ఇప్పటికైనా ఈరోడ్డును బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు

# కెసిఆర్ జోలికొస్తే ఖబర్దార్ రేవంత్

**- తెలంగాణ పచ్చ బడింది అంటే దానికి కారణం కాళేశ్వరం**
**- కాలేశ్వరం ప్రాజెక్టు తెచ్చిన ఘనత కెసిఆర్**
**- గోదావరి జలాలు ఆంధ్రాకి తీసుకెళ్లే కుట్ర జరుగుతుంది**



**పెబ్బేరు మెజర్న్యూస్:** పెబ్బేరుమున్సిపాలిటీ పరిధలోని సుభాష్ చౌరస్తాలో బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మాజీ వ్యవసాయ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పట్టణ పార్టీ టౌన్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సిబిఐ కి అప్పగించినందుకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. టౌన్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ అసమర్ధ పాలనలో చంద్రబాబు మెప్పు కోసం కాళేశ్వరం ప్రాజెక్టు పైన కుట్రలు చేసి, మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకెళ్లే కుట్ర జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ని బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. బిడ్డ రేవంత్ రాష్ట్రాలు వీడిపోయి. అన్నదమ్ముల్లా ఒలే కలిసున్నాం. కానీ నీకు ఆంధ్ర మీద ప్రేమ ఉంటే నీ స్వంతంగా ఏమన్నా చేసుకో, కానీ రాష్ట్రప్రజలకు సంబంధించిన కాళేశ్వరాన్ని, గోదారి జలాల నీటిని ఇస్తాను అంటే కబద్దర్ రేవంత్రెడ్డి అని హెచ్చరించారు. మండలపార్టీ అధ్యక్షుడు వనం రాములు మాట్లాడుతూ కె.సి.ఆర్ జోలికొస్తే తెలంగాణ అగ్నిగుండమే. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరంపై కాంగ్రెస్ విషప్రచారం చేస్తుంది మండిపడ్డారు. 50 ఏండ్లు పాలించిన మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో వలసలు కనీళ్లు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు. అసలు మీ బాధ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినందుకా. తెలంగాణ ప్రజలకు నీళ్లు ఇచ్చినందుక చెప్పాలని డిమాండ్ చేసారు. అలాగే కెసిఆర్ అనే మహావ్యక్తే లేకపోతే నువ్వు సీఎం అయ్యేటోడివా ఆలోచించుకో రేవంత్ రెడ్డి. మీ50 ఏళ్ల పాలనలో భూములన్నీ పడావ్ పడ్డాయి. అవసరానికి పొలాలు అమ్ముదామంటే కొనే నాధుడే లేకపాయే. అదే సాధించుకున్న రాష్ట్రంలో వలసలువెనక్కి తిరిగాయి. పొలం వాల్యూలక్షల్లోకి వెళ్లింది. దీనంతటికి కారణం భూములు పాచపడ్డందుకు కాదంటావా. అధికారం ఉందని అడ్డగోలుగా వ్యవహరిస్తే, వడ్డీతో సహా తిరిగిస్తాం గుర్తుపెట్టుకో అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధించిన కె.సి.ఆర్ కృష్ణానదిపై పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించి 12లక్షల ఎకరాలకు సాగు నీరు అదేవిధంగా గోదావరి నదిపై రికార్డ్ స్థాయిలో 3ఏండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి 70లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి తెలంగాణను సస్యశామలం చేశారని అటువంటి మహానాయకునిపై 94వేల 300కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్లు దోచుకున్నారని కమిషన్ వేసి రేవంత్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. కేంద్ర జలవనరుల ఇంజనీర్స్ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించి కె.సి.ఆర్ అద్భుతం సృష్టించారని కితాబు ఇచ్చిన విషయాని రేవంత్ మరవొద్దని హితవు పలికారు. అన్ని శాఖల అనుమతులు తీసుకొని ప్రాజెక్ట్ పూర్తి చేసిన కెసిఆర్ను చూసి తట్టుకోలేక ఆరోపణలు చేస్తున్నారని తన గురువు చంద్రబాబు మెప్పు కోసమే కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్లు అవుతున్నా 10శాతం మిగిలిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడం కోసం కె.సి.ఆర్ పై కుట్ర కమిషన్ వేసి దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్. ఎద్దుల కర్ణ శ్రీ మాట్లాడుతూ ఘోష్ కమీషన్ ఇచ్చిన నివేదిక ఒక బోగస్ అని, అసెంబ్లీలో నాకు సమయం సరిపోదు, నాకు సమయం ఇస్తే కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వివరంగా చెప్తాను అని మొరపెట్టుకుంటే, సంకలో సడే మియ్యలాగా సంబంధం లేని మంత్రులు లేసి మాట్లాడి, అసెంబ్లీ టైగర్ హరీష్ రావుకు మైకు రాకుండా చేస్తారా. మీ దుశ్చర్యలు మానుకోవాల్ని అని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కర్రె స్వామి మాజీ కౌన్సిలర్లు పార్వతి .ఎల్ల రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు హరిశంకర్ నాయుడు. సత్య రెడ్డి. వడ్డే ఈశ్వర్. రాజశేఖర్. మజీద్ మధు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ సహదేవుడు గొడుగు శాంతన్న. శీను. యాదగిరి గౌడ్. సురేష్ బాలస్వామి వేణురెడ్డి సాయి రెడ్డి రాంచంద్ర రెడ్డి రవి వీరస్వామి మొగులన్న పరమేష్ లాలు అంజి యాదగిరి ఎల్లారెడ్డి జ్యోతి భారతి మన్యం గోవిందు నాయుడు బస్వరాజ్ గౌడ్ సిద్దు వెంకటేష్ వసంత్ బిసన్న బాలకృష్ణ నరేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళాశక్తి, ప్రధాన్ మంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల్ మేజర్న్యూస్:** గద్వాల జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఇందిరా మహిళ శక్తి, పిఎంఎంఎస్వై పథకం ద్వారా జిల్లా మహిళా సమైక్య సభ్యురాలు గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని మార్లబీడు గ్రామానికి చెందిన వాటికి సుప్రియ ఎంపిక కావడం 10 లక్షల 38 వేల మత్స్యకారుల వాహనము సబ్సిడీ ద్వారా 6 లక్షల రూపాయలు సబ్సిడీ 4 లక్షల ముప్పై ఎనిమిది వేల రూపాయలు చెల్లించి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా మత్స్యకారుల చాపల వాహనమును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి , ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మహిళలకు ఆర్థికంగా నిలవడానికి కృషి చేయడం జరుగుతుంది. మహిళా సమైక్య లో మహిళలు ఎదగడం వల్ల ఆ కుటుంబం కూడా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందని తెలిపారు. మత్స్యకారుల సంబంధించిన కాకుండా ఇంకా పలు రకాల చిన్నచిన్న కుటీర పరిశ్రమలు, హెూటల్స్, టిఫిన్ సెంటర్స్ ద్వారా మహిళలు పలు రంగాలలో రాణించాలి అప్పుడే అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుంది వారు కూడా సొంతంగా వ్యాపారం చేసి సొంత పైన నిలబడి కాశం ఉంటుంది భవిష్యత్తులో గద్వాల ప్రాంతానికి మరికొన్ని అవకాశాలు ఇందిరా మహిళా శక్తి అవకాశాలు వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూాజూ% ఛైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు సంగీత, నాయకులు శ్రీరాములు, సవారన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డి పల్లి చెరువును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రం సమీపంలోని కొండారెడ్డిపల్లి చెరువును బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేఎస్. రాజేందర్ రెడ్డి బుధవారం సందర్శించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో కొండారెడ్డిపల్లి చెరువును అత్యంత అందంగా తీర్చిదిద్ది వినాయక నిమజ్జనాలకు, బతుకమ్మ నిమజ్జనాలకు ప్రజలకు అందుబాటులో తీసుకొని రావడం జరిగిందనీ అన్నారు. అదేవిధంగా మరో నాలుగు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా తీసుకొనీ రావడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నాలుగు కోట్ల నిధులు వెనక్కి వెళ్లాయని అన్నారు. ప్రస్తుతం చెరువు మెయింటెనెన్స్ కూడా సరిగా చేపట్టడం లేదని ఆరోపించారు. చెరువు వద్ద కనీసం లైట్లు కూడా లేవని, ఉన్న సీసీ కెమెరాలు కూడా తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుత వినాయక నిమజ్జనం అదేవిధంగా రానున్న బతుకమ్మ నిమజ్జనాలను పురస్కరించుకొనైనా మున్సిపాలిటీ అధికారులు చెరువు వద్ద చెత్తాచెదారాన్ని తొలగించి అక్కడ ఉన్న లైట్లు వెలిగించేలా చూడాలని కోరారు. మరియు చెరువు ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసు శాఖ చెరువు ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ కంట్రోల్ రూమ్ కు కనెక్ట్ చేసుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తద్వారా చెరువు వద్ద మందుబాబుల సీసాల పగలగొట్టడం వంటి సంఘటనలు జరగనివ్వకుండా చూసుకోవాలని కోరారు

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### - బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**వెల్దండ మేజర్‌న్యూస్ :** హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి. అన్నారు. బుధవారం మండల కేంద్రం తో పాటు. కొట్ర. చౌదర్ పల్లి. కంటోనీ పల్లి. గ్రామాలలో గ్రామ పంచాయితీ కార్యాలయాల ముందు. బిజెపి ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా తలోజీ ఆచారి హాజరై మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని. ఆయన అన్నారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో. సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో ఆయన నివాసాన్ని ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కురుమద్య యాదగిరి. మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య యాదవ్. నాయకులు. రామస్వామి. కారా?నా. పాండు. రంగరాతి. శ్రీశైలం. వావిళ్ళ జంగమ్మ. పరమేష్ గౌడ్. విష్ణు గౌడ్. శశిధర్ రెడ్డి. దేవేందర్. వెంకటేష్. మల్లేష్. యాదగిరి. పెద్దయ్య. దేవేందర్ రెడ్డి. కొండల్. మహిళలు తదితరులు పాల్గొన్నారు

## యాదవ్‌నగర్‌లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** దామరగిద్ద మండల కేంద్రంలోని 5వ వార్డు యాదవ (గొల్ల)గేరిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,జిల్లా కమిటీ సభ్యులు జోషి ఆద్వర్యంలో సిపియం బృందం స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో యాదవ వార్డు 5లోని వీధిరోడ్లు, మురికి కాల్వల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో నాయకులు మేం అధికారంలోకి రాగానే వార్డులో రోడ్లు ,మురికి కాల్వల నిర్మాణం తప్పకుండా చేపడుతామని అమాయక ప్రజలను నమ్మించి ఓట్లేసుకొని మోసం చేస్తున్నారని అన్నారు. వర్షాకాలం మురికి నీటి వల్ల దోమలు, ఈగల నుండి మలేరియా,టైఫాయిడ్ జ్వరాల బారిన పడి ప్రజలు రోగాల బారిన పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వార్డులో ఇరుకు రోడ్ల వల్ల ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ లు రాలేక మెయిన్ రోడ్డునుండి పంట గింజలు ,ఇంటి నిర్మాణం కోసం ఇసుక, కంకర మోసుకోవాల్సి వస్తుందని అన్నారు. వార్డులో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిపియం గ్రామ కార్యదర్శి కనకప్ప, మహేష్,ఉసేనప్ప, చంద్రశేకర్, దేవందర్,శ్రీనివాస్, గోవింద్, శ్రీను, చౌడప్ప పాల్గొన్నారు.

## మరికల్ సరస్వతీదేవి దేవాలయంలో గ్రిల్స్ ఏర్పాటుకు లక్ష రూపాయల చెక్కు అందజేత



**మరికల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని సరస్వతీదేవి దేవాలయం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్‌కుమార్‌రెడ్డి ఒక లక్ష రూపాయల చెక్కును బుధవారం దేవాలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు మాట్లాడుతూ సరస్వతిదేవి దేవాలయాన్ని నిర్మాణం చేసుకున్నా, చుట్టూ గ్రిల్స్ లేకపోవడం వల్ల తరచూ దేవాలయంలోకి దుండగులు చొరబడి దొంతనాలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయాన్ని రాజ్ కుమార్ రెడ్డికి వివరించిన వెంటనే గ్రిల్స్ ఏర్పాటుకు లక్ష రూపాయలను అందజేయడం జరిగింది. దీంతో పాటు దేవాలయంలో రాజ్ కుమార్ రెడ్డి సీసీ కెమెరాను ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని మండపాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు రాజ్‌కుమార్ రెడ్డినిశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు రాజేష్, వెంకటరాంరెడ్డి, రామస్వామి, జైపాల్ రెడ్డి, కృష్ణయ్య, హరీష్, సురేష్, మల్లేష్, రాములు, రఘు, శ్రీను, సత్యరెడ్డి, వినాయక మండప నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపై 11% దిగుమతి సుఖం తగ్గింపు నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి

### - రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియాను సరఫరా చేయాలి

### - ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర రైతులు ధర్నా



**పెబ్బేరు మేజర్‌న్యూస్:** పెబ్బేరు మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నాలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జక్కుల వెంకటయ్య. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 11 శాతానికి తగ్గించడము ఖండిస్తూ ఈరోజు పెబ్బేరు తాసిల్దారు గారికి దిగుమతి సుంకాన్ని విధించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇతరదేశాలలో పండించిన పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతులపై కేంద్ర ప్రభుత్వం కక్షగట్టి మన రైతులు నష్టపోయే విధంగా కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్నది. మన దేశ పత్తి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకుంటే మన బీజేపీ ప్రభుత్వం మన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతర దేశాల్లో పండించే పంటలను మన దేశాల్లో అమ్ముకోవడానికి దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల సంయుక్త కిసాన్ మోర్చా తీవ్రంగా ఖండిస్తున్నది వెంటనే దిగుమతి సుఖాన్ని యధావిధిగా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 19 ఆగస్టు 2025న కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. అమెరికా సామ్రాజ్యవాదుల ఒత్తిళ్లకు లొంగి ఈ నిర్ణయం చేయడం వలన రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఉన్నది. దీనితోపాటు పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.10,075/- లు నిర్ణయించాలి. సంపూర్ణ రుణమాఫీ చేయాలి. రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి. రైతు సభల్లో చేసిన తీర్మానాల మీద సంతకాలను చేయించి వాటిని స్థానిక గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్/గ్రామ పంచాయతీ కార్యదర్శి గార్లకు అందజేసాము. ఆ ప్రతులను రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధానమంత్రికి పంపించాలి. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తగినంత యూరియాను పంపకుండా సగం, సగం పంపించడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది కనుక వెంటనే సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపించాలని సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలోసిపిఐ పెబ్బేరు మండల కార్యదర్శి సహదేవు, మండల సిపిఐ నాయకులు శాంతమూర్తి, పెద్ద మౌలాలి, నరసింహ, ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వలుగు మాను బలరాం, కేశవర్ధన్ నాయుడు, మైనద్దీన్, వెంకటయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ - స్కాలర్‌షిప్‌లను వెంటనే రిలీజ్ చేయాలి

### - ఏబీవీపీ గేట్ మీటింగ్




**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు వనపర్తి జిల్లాలోని పలు కళాశాలల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించబడ్డాయి. పెం డింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ "ఇప్పటికి రాష్ట్రం అంతటా దాదాపు 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు బోల్డంత కష్టాలు పడ్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ డబ్బులు రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచి, బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అప్పులు తెచ్చికాలేజీలు నడపలేమంటూ పరీక్షలకే బహిష్కరిస్తున్నారు. చివరికి మోసపోతున్నది మాత్రం నిరపరాధ విద్యార్థులే" అని ఆయన మండి పడ్డారు. "సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కాలేజీ చుట్టూ తిరుగుతూ అవమానాలు ఎదుర్కొం టున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చేతులు కట్టుకుని కూర్చుంది. గత ప్రభుత్వం విద్యార్థుల్ని పట్టించుకోలేదు, అందుకే ప్రజలు దించేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా అదేనిర్లక్ష్య వైఖరి చూపుతోంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమే" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే రిలీజ్ చేయకపోతే ఏబీవీపీ రాష్ట్రం అంతా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుంది. అవసరమైతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు బంటి, మనోహర్, కుమార్, సాయి, అరవింద్, నవీన్, నరసింహ, శంకర్, అస్లాం పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### - ఉల్లాస్ ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాల్ రెడ్డి



**రేవల్లి మేజర్‌న్యూస్:** జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం దేశం లో ప్రతి ఒక్కరూ చదువు కోవాలని, నిరక్షరాసీ కూడా కనీసం చదవడం, రాయడం చేయాలనీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నవభారత్ సాక్షరత కార్యక్రమం పై విద్యాధికారి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగపూర్ లో నిర్వహించారు. ఇందులో ముఖ్య ఉద్దేశం మండల స్థాయిలో ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఒక ప్రభుత్వ టీచర్, గ్రామానికి చెందిన ఇద్దరు విద్యావంతుల (విఓఏ)కు ఒకరోజు శిక్షణ ఇవ్వడం గురించి. మండల విద్యాధికారి బాల్రెడ్డి మాట్లాడుతూ 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాసులకు చదవడం రాయడం నేర్పించి వారిని అక్షరాష్యులగా మార్చడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ప్రాథమిక, విద్య,వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్య వంటి కార్యక్రమాలు చేపట్టడం ముఖ్య ఉద్దేశం అన్నారు. 8వ తరగతి,ఆపైన చదువుతున్న విద్యార్థులు, పట్టభద్రులు, విశ్రాంతా ఉద్యోగులు, విద్యావంతులు, సేవాభావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులుగా చైతన్య కేంద్రాల్లో బోధించాలి. ఒక బోధకుడు పదిమంది నిరక్షరాసులను అక్షరాస్యులుగా మార్చాలి. వందా రోజుల లో కనీసం రెండొందాల గంటలు బోధించి వారికి మూల్యాంకన పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికేట్ అందజేస్తారు. ఈకార్యక్రమంలో ఏపిఎం వేణుచారి, మండలఆర్పీలు ఆంజనేయులు గోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, అవ్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ఆశ్రమం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డ్ కాలని నందు అయ్యప్ప స్వామి అన్నపూర్ణాదేవి దేవాలయం నందు అయ్యప్ప స్వాములకు కొరుకు ఆశ్రమం నిర్మాణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అయ్యప్ప స్వాములు ఆశ్రమం నిర్మాణానికి ఎమ్మెల్యేచే భూమి పూజ చేసి పనులను ప్రారంభిం చడం జరిగింది. అయ్యప్ప స్వామి దేవాలయం కార్తీకమాసం నుండి మకర సంక్రాంతి వరకు అయ్యప్ప భక్తులు ఎంతో నిష్ట నియమాలతో 41 రోజులు దీక్షను పాటించడం జరుగుతుంది. అయ్యప్ప స్వాములు దీక్ష సమయంలో అదేవిధంగా దేవాలయానికి వచ్చే ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని, దేవాలయ అభివృద్ధికి నా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. దేవాలయం అధ్యక్షుడు వైండింగ్ డి రాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గద్వాల లోని అయ్యప్ప స్వామిలకు, మరియు మొదటిసారి కన్య స్వామిగా మాల ధారణ చేస్తున్న అయ్యప్ప స్వామి యొక్క కోసం ఆశ్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, దేవాలయం అధ్యక్షుడు వైన్డింగ్ రాములు, ప్రధాన కార్యదర్శి టి. రవి, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ వీరన్న గౌడ్, నాయకులు , గంట రమేష్,ప్రభాకర్ గౌడ్ దేవాలయం మాజీ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి.బాలస్వామి, దేవాలయ కమిటీ డా. అభినేష్, శ్రీనివాస్ రెడ్డి, రవి, రవి రెడ్డి నరేంద్ర శ్రీనివాస్ రెడ్డి సోనీ శ్రీను,టి ప్రసాద్ లోకేష్ గోకారి సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఉద్యోగులు బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలి : ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ఇంద్రక్రాంతి పథకంలో పనిచేస్తున్న ఐకెపి ఉద్యోగులుబాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని గ్రామాల్లో సంఘంలో లేని మహిళా సభ్యులను సంఘాలలో చేర్పించాలని కొత్త సంఘాల ఏర్పాటుకు గ్రామాల్లో వివోఏలు ఇంటింటా సర్వే చేసి మహిళలను సంఘంలో చేర్పించాలని వివోఏలు సంఘాలకు అందుబాటులో ఉండాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు బుధవారం అచ్చంపేట పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఉప్పునుంతల, అమ్రాబాద్, పదర మండలాలకు ఏపీఎంలు సీసీలు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు వివోఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా ఓటర్ల ప్రకారం పంచాయతీలవారీగా సర్వే చేసి, సంఘం బయటనున్న నిరుపేద మహిళలను గుర్తించి అర్హత ఉన్నవారిని సంఘాల్లో చేర్పించాలన్నారు. ఐకెపి ఉద్యోగులు బాధ్యతయుతంగా పనిచేయాలి. మహిళా సంఘాల బలోపేతమే ఐకెపి లక్ష్యంగా పనిచేయాలని మహిళా సాధికారత కోసం సంక్షేమ కార్యక్రమాలను మహిళా సంఘాల్లో విస్తృతంగా అమలు చేయాలని విధులు బాధ్యతలు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు మహిళా ఆర్థిక అభివృద్ధి సాధికారతే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం విధులు ,బాధ్యతలు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు మహిళా ఆర్థిక అభివృద్ధి సాధికారతే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఏపీఎంలు, సీసీలు, మండల మహిళా సమైక్య అధ్యక్షులు, పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మఖ్తల్ ఆధ్వర్యంలో తాడ్ పాళ్లు, నిత్యావసర వస్తువుల పంపిణీ



**మక్తల్ మేజర్ న్యూస్** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో పూరి గుడిసెలు, మట్టిమిద్దెలలో నివసిస్తున్న వారికి ఇంటిపై కప్పుకునే విధంగా 36 మందికి తాడ్ పాళ్లను పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్య ఆంజనేయులు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో తాడ్పాళ్లతో పాటు స్టీల్ గిన్నెలు, వంట సామాన్లు, దుప్పట్లు తదితర వస్తువులను అందజేశామని అన్నారు. వర్షాకాలంలో మట్టి మిద్దెలు కారుతూ ఇంట్లోకి నీరు ప్రవేశిస్తున్న వారికి ఇబ్బంది లేకుండా ఇంటిపైన కప్పుకునే విధంగా తాడుపాళ్లను అందించామన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, రెడ్ క్రాస్ ప్యాట్రన్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ప్యాట్రన్ మెంబర్ బి.కొండయ్య, ప్యాట్రన్ మెంబర్ వీరేశం, ప్యాట్రన్ మెంబర్ డాక్టర్ శ్రీరామ్, ప్యాట్రన్ మెంబర్ అనుగొండ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, సీనియర్ సభ్యులు కోళ్ల వెంకటేష్, కర్ని స్వామి, సుకన్య శేఖర్, నాగరాజు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, కాకులారం అశోక్,సాయి జ్యోతి వెంకటయ్య, కట్టా వెంకటేష్, శరణప్ప, మణికంఠ గౌడ్, భార్గవ్ రాణా, వాకిటి రమేష్ పాల్గొన్నారు.

## నిడ్జింత వాగులో క్షుద్ర పూజలు కలకలం

**- క్షుద్ర పూజలకు ఎవరు భయపడకండి**

**- విజ్ఞాన దర్శిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అలీ**



**మద్దూర్ మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామ శివారులో ఉన్న ఓవాగులో గుర్తు తెలియని బాబాలు క్షుద్ర పూజలు నిర్వహించారు. ఈ క్షుద్ర పూజలు చూసిన కొందరు యువకులు మీడియాకు సమాచారం అందించారు. ఈ పూజలతో గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న విజ్ఞాన దర్శిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ ఘటన స్థలానికి చేరుకొని క్షుద్ర పూజలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈక్షుద్ర పూజలకు గ్రామస్తులు, యువకులు ఎవరు భయపడవద్దని సూచించారు. ఇలాంటి దొంగ బాబాల మాటలు విని ప్రజలు ఎవరు మోసపోవద్దని సూచించారు. గ్రామ ప్రజలకు, యువకులకు భయం తొలగించడానికి క్షుద్ర పూజలు చేసిన నిమ్మకాయలతో రసం, శరభత్ చేసుకొని ఆయన తాగారు. ఏమైనా చేతబడులు చేయాలనుకుంటే నాకు చేయండి అని దొంగ బాబాలకు సవాలు చేస్తూ ఈ అమాయక ప్రజలను మోసం చేయవద్దని ఆయన హెచ్చరించారు. ఇలాంటి దొంగ బాబాల మాటలు విని మోసపోవదని, ప్రజలు మూఢనమ్మకాలను ఎవరు నమ్మవద్దని గ్రామస్తులకు, యువకులకు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల చట్టాన్ని అమలు చేసి ఇలాంటి వాటిని అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మీడియా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# పియులో అధ్యాపకులకు క్రీడా పోటీలు నిర్వహణ



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో టీచర్స్ డే సందర్భంగా పలు విభాగాలలో అధ్యాపకులకు అధ్యాపకేతురులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఉపకుల పతి ఆచార జీఎం శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్యపూస రమేష్ బాబు, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రకిరణ్ ,కలిసి ప్రారంభించారు. ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,మహిళా అభ్యర్థుల అధిక సంఖ్యలో పాల్గొనడం, క్రీడ పోటీలలో క్రీడా స్ఫూర్తిని చాటడం ద్వారా భావోద్వేగాలని ఎలా నియంత్రించుకోవాలో తెలుస్తుందని, పని ఒత్తిడిని జయించవచ్చునని అన్నారు. పురుష విభాగంలో 100 మీటర్ల పరుగుపందెం విజేతల వివరాలు ఈశ్వర్,విజయ్, శిలాస్ కరుణాకర్ రెడ్డి,గాలేన్న ప్రభాకర్ రెడ్డి షాట్ పుట్ పురుష విభాగం విజేతలు శ్రీనివాసులు, సాయికిరణ్, వెంకట్ రాఘవేందర్, కరుణాకర్ రెడ్డి,గాలన్న, అర్జున్ కుమార్,ప్రొఫెసర్ రమేష్ బాబు, ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ క్యారమ్స్ మొదటి బహుమతి విజేతలు రాజశేఖర్ మరియు శ్రీశైలం ద్వితీయ బహుమతి విజేతలు విజయభాస్కర్, ఈశ్వర్ కుమార్ టెన్నికాయిట్ (మహిళా విభాగం) మొదటి బహుమతి విజేతలు స్వాతి మరియు శ్రీలత (ఫార్మసీ విభాగం) రెండో బహుమతి విజేతలు రజిని మరియు మధులిక 100 మీటర్ల పరుగుపందెం విజేతలు సంధ్య, రామాంజనమ్మ, రజిని, డా చిన్నాదేవి, అరుంధతి రెడ్డి,పుష్పలత, మధులిక షాట్‌పుట్ మహిళా విభాగం విజేతలు రామాంజనమ్మ, స్రవంతి,రజిని, చిన్నాదేవి మధులిక, శ్రీలతలు విజేతలుగా నిలిచారు.

# సంపూర్ణ అక్షరాస్యతతో కూడిన తెలంగాణ ఏర్పడాలి

**- మండల విద్యాధికారి పి మురళీకృష్ణ**



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకై నవభారత్ సాక్షరతా మిషన్ కార్యక్రమం ద్వారాఉల్లాస్ పథకం ద్వారా అక్షరాస్యులుగా మారాలని చిన్నచింతకుంట మండలంఉల్లాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి మురళీకృష్ణ సూచించారు .ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి మండలంలో 3300 మంది 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు ఉన్నారని వారందరికీ విద్యాభివృద్ధికి ఉల్లాస్ వాలంటరీస్ కృషి చేసి వారిని అక్షరాస్యులుగా మార్చాలని తెలియజేశారు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగవేణి మాట్లాడుతూ గ్రామాల వారిగా ఉల్లాస్ వాలంటరీలను ఎంపిక చేయాలని ప్రతి వాలంటీర్ పదిమంది నిరక్షరాస్యులకు బోధించి అక్షరాస్యులను చేయాలని సూచించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి పి మురళి కృష్ణ మాట్లాడుతూ మూడు నెలల్లో 200 గంటల పాటు వాలంటరీస్ విద్యాబోధన చేయాలని సమాజంలో అందరికీ విద్యావృత్తి నైపుణ్యాలు అలవర్చుకునేలా ఈ విద్యాబోధన సాగాలని వాలంటరీస్ అందరూ గ్రామ సామాజిక చైతన్య కేంద్రాలైన పాఠశాల గ్రామపంచాయతీ లేదా కమ్యూనిటీ హాల్ భవనాల నందు ఉల్లాస్ వాలంటరీస్ ఉదయము మరియు సాయంత్రం వేళలో బోధించాలని విద్యా వాలంటరీస్ గా 8వ తరగతి లేదా ఆపై చదువులు చదివిన వారినీ నియామకం చేసుకున్నారని బోధకులకు విద్యా క్రెడిట్ సర్టిఫికెట్లు అందజేస్తామని అభ్యాసకులకు కూడా మూల్యాంకనం చేసి వారికి కూడా సర్టిఫికెట్స్ అందజేస్తామని మండల విద్యాధికారి తెలియజేశారు సంపూర్ణ అక్షరాస్యతతో కూడిన తెలంగాణ ఏర్పడాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం కాబట్టి ఈ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆయన సూచించారు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా కుమారస్వామి తిరుపతయ్య చిన్నచింతకుంట మండలం నందలి వివిధ పాఠశాల ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఆర్పిలు విజయసింహ ప్రవీణ్ కుమార్ గ్రామాల నుండి వివో ఏలు తదితరులు పాల్గొన్నారు

# పత్తి దిగుమతిపై 11శాతం సుంకం రద్దును ఉపసంహరించుకోవాలి

**- ఏఐయుకేఎస్ డివిజన్ కార్యదర్శి ఆనంద్**



**కృష్ణ మేజర్‌న్యూస్:** పత్తి దిగుమతిపై 11శాతం సుంకం రద్దును ఉపసంహరించుకోవాలని ఏఐయుకేఎస్ డివిజన్ కార్యదర్శి ఆనంద్ డిమాండ్ చేశారు. సంయుక్తా కిసాన్ మోర్చా పిలుపు మేరకు అఖిలభారత ఐక్య రైతు సంఘం అధ్వర్యంలో బుధవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ డివిజన్ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ భారత వాణిజ్య విధాన రూపకల్పనలో ఆగస్టు 7న భారత రైతుల ప్రయోజనాలపై రాజీ పడబోమని ప్రధానమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉపన్యాసంలో ఎర్రకోట నుండి రైతుల పశుపెంపకం దారులకు, మత్స్యకారుల రక్షణ కోసం గట్టి గోడగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కానీ నాలుగు రోజుల వ్యవధిలోనే ఆగస్టు 19న పత్తి దిగుమతులపై విధిస్తున్న 11 శాతం సుంకాన్ని తొలత అక్టోబర్ చివరన, తర్వాత డిసెంబర్ 31 వరకు పొడిగించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి టెక్స్టైల్స్ మిల్లు యజమానులకు మద్దతును ఇచ్చి రైతుల ప్రయోజనాలను అమెరికన్ సామ్రాజ్యవాదుల ఒత్తిళ్లకు బల్లి పశువులకు మార్చాడం హేయమైన చర్య అన్నారు. 60 లక్షల మంది పత్తి రైతు కుటుంబాల జీవనాన్ని విచ్చనం చేశారని మండిపడ్డారు. స్వామినాథన్ కమిషన్ సూచిన మేరకు సమగ్ర ఉత్పత్తి ఖర్చు సీ2కు 50 శాతం కలిపే విధంగా పత్తికి క్వింటాలకు రూ.10,075 చోప్పున మద్దతు ధర ప్రకటించి,ఆ నిర్ణయించిన ధరకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి, వారి పిల్లల చదువుకు భరోసా కల్పించాలని ఏఐయుకేఎస్ డివిజన్ కార్యదర్శి ఆనంద్ డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ నగర తొలి మేయర్ కృష్ణ స్వామి ముదిరాజ్ ఘనంగా జయంతి వేడుకలు

**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో హైదరాబాద్ తొలి మేయర్ కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ రాములు యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉధ్యేశించి రాములు యాదవ్ మాట్లాడుతూ కృష్ణ స్వామి ముదిరాజ్ 1914 సంవత్సరంలో నిజాం సంస్థన ప్రధాన మంత్రి సర్‌కిషన్ ప్రసాద్ బహదూర్ హయాంలో అంతరంగిక కార్యదర్శిగా సేవలు అందించారు. 1922 ముదిరాజ్ మహాసభ స్థాపన మరియు గాంధీజీ ప్రవేశపెట్టిన ఖిలఫత్ ఉద్యమంలో చురుకుగా పాల్గొని గాంధీజీ ఉద్యమన్నికి వెన్ను దన్నుగా నిలిచారు. 1956లో హైదరాబాద్ తొలి మేయర్ గా ఎన్నికై పాలన అందించారు ప్రభుత్వం కృష్ణ స్వామి సేవలు గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించాలని కోరుతున్నాము. కార్యక్రమం లో కొత్త గంగాధర్ ముదిరాజ్ చీర్ల నరసింహ ముదిరాజ్ బీజేపీ మండల అధ్యక్షులు లిటిల్ స్టార్ సురేష్ ఆర్టీసీ రామకృష్ణ ఎస్ రాములు వెంకటన్న గౌడ్ హెూటల్



కురుమూర్తి ఎల్ ఐ సి కృష్ణయ్య గౌడ్ చాపల భాస్కర్ చంద్రాయుడు షకీల్ జంగీర్ వికాస్ రాములు నాయుడు ల్యాబ్ శివ డెకరేషన్ సాయి టెలిఫోన్ చారీ సూరి ముదిరాజ్ దాసరి విజయ్ జింక గిరి వాస్తు బాలరాజు నాయుడు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి : కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఈనెల 5, 6 తేదీలలో నల్లచెరువు, అమ్మ చెరువులను వినాయక నిమజ్జనం కోసం అధికారులు కట్టదుట్టమైన ఏర్పాట్లు చేశారు. బుధవారం నల్లచెరువు పరిసరాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. వనపర్తి పట్టణం, వనపర్తి మండలంలో 450 విగ్రహాలు ఉన్నట్లు టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. ఏర్పాట్లతీరుపై మున్సిపాలిటీ డిఈ మహమ్మద్ యూసఫ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనను చోటుచేసుకోకుండా అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. చెరువులో ప్రమాద స్థలలు ఎక్కడెక్కడ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమానికి కావలసిన సదుపాయాలు అన్నింటిని ఏర్పాటు చేయాలన్నారు. ముందస్తుగా సహాయక చర్యలు చేపట్టే వారికి కావలసిన సేఫ్టీ పరికరాలను సమకూర్చలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ డిఈ మహమ్మద్ యూసఫ్, ఏఈలు, మున్సిపల్ సానిటేషన్ ఇంచార్జ్ స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, పలువురు ఉన్నారు.

# చరిత్ర వక్రీకరణతో దేశ భవిష్యత్తు అంధకారం

## - ప్రముఖ రచయిత దేవరాజ్ మహారాజ్



**పాలమూరు మేజర్ న్యూస్:** చరిత్ర వక్రీకరణ వల్ల దేశ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య పురాష్కర గ్రహీత దేవరాజ్ మహారాజ్ అన్నారు. అధ్యాపక, ఉద్యోగ, ఉపాధ్యాయ మేధావుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో “చరిత్ర, సైన్స్, వాస్తవాలు –వక్రీకరణలు” అంశం పై బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రశంగించారు. మనుషులంతా ఒకే జాతి అని, కలిసిమెలిసి బ్రతికినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో మొగలుల చరిత్ర, జీవ పరిణామం వంటి వాస్తవ అంశాలను తొలగించడం దుర్మార్గం అన్నారు. భవిష్యత్తుకు దారి చూపే చరిత్రకు అంశాలను తొలగిస్తే చరిత్ర హీనులుగా మిగులుతారని వివరించారు. హిట్లర్ లాంటి దుర్మార్గులు కాలగర్భంలో కలిసిపోయారని పాలకులు గుర్తించాలన్నారు. ఆధునిక ఆలోచనల ధోరణితో మానవుడు అభివృద్ధి బాటలు వేసుకుంటున్న సందర్భంలో అసంపూర్ణజ్ఞానంతో మనుగడ సాధించడం సాధ్యం కాదన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు శాస్త్రీయ పరిజ్ఞానం పెంచుకోవాలని రాజ్యాంగం లోని 51వ నిబంధన గుర్తు చేస్తుందని, పాలకుల కొట్లల వల్ల రాజ్యాంగం హక్కులు, విద్య,వైద్యం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామి వివేకానందుడు, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులే రచనల ద్వారా చారిత్రక నేపథ్యాలను ప్రజలకు వివరించారని చెప్పారు. ఒకే మొక్క,ఒకే జంతువు బతకనట్టుగానే ఓకే మనిషి బతకలేడని చరిత్ర తెలుపుతుందని, బయోడైవర్సిటీ నీ కాపాడాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. వాస్తవాలు తెలియకుండా చేసేలా రూపొందించిన విద్యా విధానాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, మానవవాదం మానవత వాదం, వనరులు వంటి వాస్తవ విషయాలను తెలుసుకోవాల్సిన బాధ్యత విద్యార్థి యువత మేధావులతో పాటు ప్రతి భారతీయుడు పై ఉందన్నారు. అధ్యాపకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ ఐక్య వేదిక కన్వీనర్ వీ. కురుమూర్తి అధ్యక్షతన జరిగిన సెమినార్లో వేదిక ప్రతినిధులు ఎం. కురుమయ్య, రవికుమార్ ఆయా ప్రజా సంఘాల నాయకులతో పాటు, అధ్యాపక,ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావులు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి రాష్ట్ర నాయకులు ఆశన్న ఆధ్వర్యంలో కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

# వనపర్తి జిల్లా కేంద్రంలో పూజలు అందుకుంటున్న గణనాథులు

## - పూజలు నిర్వహించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, మేజర్ న్యూస్:** బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు మహిళా సంఘం సభ్యులు నెలకొల్పిన గణపతిని మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ ఆహ్వానం మేరకు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మున్నూరు కాపు మహిళా సంఘం సభ్యులు గణపతి ఉత్సాహాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. మున్నూరు కాపు మహిళా సంఘం సభ్యులు, యువకులు మాజీ మంత్రిని శాలువాతో సన్మానించారు. మాజీ కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ కాగితాల గిరి ఆహ్వాన మేరకు రాయగడ్డలో, మార్కెట్ కమిటీమాజీ డైరెక్టర్ సబిరెడ్డి యుగంధర్ రెడ్డి ఆహ్వానం మేరకు జమ్ములమ్మ గుడి లోకొలువైన విగ్నేశ్వరునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట మాజీ కౌన్సిలర్స్ కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, పార్టీ నాయకులు నందిమల్ల అశోక్ ,కాగితాలగిరి, యుగంధర్ రెడ్డి,పరం జ్యోతి, ఎ కే పాషా, డాక్టర్ డానియల్, చిట్యాల రాము, మహేశ్వర్ రెడ్డి, షాకీర్ హుస్సేన్ ఉన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

- ఇందిరమ్మ ఇళ్లకుకు భూమి పూజ చేసిన మాజీ ఎంపీపీ
- నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ
- మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు అందించేందుకు బుధవారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మండల నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు మొదటగా సంజీవపూర్, పెద్దకార్పాముల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజనిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజ కవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. ఇళ్లను అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకునేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో సంక్షేమ పథకాల అమలు వేగంగా జరగాలని విస్తృతంగా గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబాలను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దకార్పా ములలో వినాయక ఉత్సవాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యాపట్ల, సంజీవపూర్ గ్రామాల లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అంద జేశారు. గ్రామ రైతు వేదికలో జరిగిన రేష న్ కార్డుల పంపిణీ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కొత్తరేషన్ కార్డులు మం జూరు చేయని గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ చైర్మన్ దండు నరసింహ, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతలకు వ్యతిరేకం కాదు

- రైతులకు ఎకరాకు 35 లక్షలు ఇచ్చి ఆదుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని, ఈ పథకం వల్ల భూములు కోల్పోతున్న రైతులు కోరుతున్నట్లుగా ఎకరానికి 35 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ నారాయణపేట బి కొడంగల్ ఎత్తిపోతల పథకంలో నారా యణపేట జిల్లాలోని మక్తల్, ఉట్కూర్, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్ మండ లాలకు మాత్ర మే ప్రయోజ నం కలిగి మిగతా మండలా లకు చుక్కనీరు రాన ప్పటికీ బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాజెక్టుకు అడ్డు చెప్పడం లేద ని,అదే సందర్భంలో నారాయ ణపేట జిల్లాలోని అన్ని మండ లాల కు ప్రయోజనం కలిగే పాల మూరు బి రంగారెడ్డి ఎత్తిపో తల పథకాన్ని కూడా పూర్తి చేస్తే జిల్లా మొత్తం సస్య శ్యామలమవుతుందని అన్నా రు. ఇప్పటికే 95 శాతం పూర్త యిన పాలమూరు బి కొడం గల్ ఎత్తిపోతల పథకా న్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతులకు ప్రలోభాలకు గురిచేసే ఉత్తి మాటలను కట్టబెట్టి ఇతర నియోజకవర్గాల్లో రైతులకు ఇచ్చిమాట నిలబెట్టుకొని ఆదుకోవాలని కోరారు. కవిత సస్పెన్షన్ను స్వాగతిస్తున్నాం.. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ను నారాయణపేట జిల్లా పార్టీ స్వాగతిస్తుందని జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగి స్తున్న పార్టీ వ్యతిరేక కార్య కలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయనీ గుర్తించిన అధి ష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినే త కేసీఆర్ నిర్ణయం తీసుకు న్నారనీ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీ అని పదే పదే చెప్పుకునే కాంగ్రెస్, బిజెపి పార్టీలకు కవిత సస్పెన్షన్ ద్వారా ఇది కుటుంబ పార్టీ కాదనే విషయం కనువిప్పు కలుగుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఒక క్రమ శిక్షణ గల పార్టీ అని, ఇందులో తప్పు చేసిన వాళ్ళు ఎంత పెద్ద వాళ్ళు అయినా సరే పార్టీ నుంచి పక్కకు తప్పించడం జరుగుతుందనే విషయం కవిత సస్పెండ్ నిద ర్శనంగా నిలుస్తుంద న్నారు. ఇక పైన ఎవరు కూడా పార్టీ ఆదేశాలను దాటి ప్రవర్తించ రాదని తెలిపారు.

# తాటికుంట రిజర్వాయర్‌లో దంపతులు గల్లంతు

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే



**గద్వాల టౌన్‌మేజర్‌న్యూస్:** మల్దకల్ మండలం లోని తాటికుంట రిజర్వాయర్ లో మంగళ వారం సాయంత్రం చేపల వేటకు వెళ్లి రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన బంధువులు గ్రామస్థులు ఇచ్చిన సమాచారంతో ప్రభుత్వం యంత్రాగం వారిని గుర్తించేందుకు పోలీస్, ఫైర్ ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలతో రిజర్వాయర్ లోని గాలింపు చర్యలు చేపట్టారు. బోయ రాముడు సంధ్య దంపతులు గల్లంతైన విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ టి.శ్రీనివా సరావు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిజర్వాయర్ వద్ద సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇట్టి సంఘటనకు సంబంధించి పోలీస్, ఫైర్ మరియు ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను,లాస్ట్ ఫోన్ సిగ్నల్ అందిన వివరాలు వారికి వివరించారు. ఇట్టి విషయంలో మరిన్ని చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా గుర్తించాలని తెలియజేస్తూ ఎస్.డి.ఆర్.ఎఫ్ కు తగిన సూచనలు చేశారు. రిజర్వాయర్ లో గల్లంతైన సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే స్వయంగా బోటులో కలిసి పరిశీలించారు. అనంతరం గల్లంతు అయిన దంపతుల పిల్లలను జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. సహాయక చర్యలపై ఎంపీ. డి.కె. అరుణ ఆరా.. మల్దకల్ మండలం తాటికుంట రిజర్వాయర్ లో చేపల వేటకు వెళ్లిన దంపతులు గల్లంతైన ఘటన సహాయక చర్యలపై మాజీమంత్రి మహబూబ్ నగర్ ఎంపీ. డి.కె.అరుణ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తో చరవాణి ద్వారా ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలానికి ఇప్పటికే ఎస్డిఆర్ఎఫ్ బృందాలచే సహాయక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలుపగా సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని డి.కె.అరుణ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి. వై. మొగిలయ్య, గద్వాల సిఐ శ్రీను, ఎస్.డి.ఆర్.ఎఫ్. ఆర్.ఐ. ఎమ్మార్వో జాన్సీ,గట్టు ఎస్సై కే.టీ. మల్లేష్,పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది మరియు ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, పాల్గొన్నారు

# టీఎల్ఎం మేళాతో బోధన సులభతరం : ఎంఈవో అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్‌న్యూస్:** విద్యార్థులకు సులభతరంగా భోదన చేయడానికి ఉపాధ్యాయ బోధనోపరణాల మేళాలు ఎంతో ఉపయోగపడుతాయిని మండల విద్యాధికారి అనిల్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని వాసవి కన్యాక పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మక్తల్ మండల స్థాయి టిఎల్ఎం మేలాను రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సోదరులు వాకిటి శేషగిరి మండలంలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి వెంకటయ్య గౌడ్, నాగేశ్వరరావు, చంద్రకళ, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిం చారు. వాకిటి శేషగిరి మాట్లాడుతూ టీఎల్ఎం మేళాతో ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మండల విద్యాధికారి అనిల్ గౌడ్ మాట్లాడుతూ రేఖాచిత్రాలు, బొమ్మలు, విత్తనాలు, కాగితాలు, వివిధ వస్తువులతో తయారు చేసి ఏర్పాట్లు చేసారని వాటిని విద్యార్థుల ఇక్కడ ప్రదర్శించిన ఎగ్జిబిట్లలో ప్రతిభ కనబర్చిన వాటిని మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా మొదటి బహుమతి వచ్చేలా టీచర్లు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

### - ముఖ్యఅతిథిగా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డా. పగిడాల శ్రీనివాస్



**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని మరికల్ గ్రామంలో మాజీ ఉపసర్పం చ్ బొల్లె జగన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. గ్రామ యువత సాంప్రదాయంగా మండపాన్ని అలంకరించగా, గ్రామ ప్రజలుపూజాకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల నినాదాలు, మంగళ వాద్యాలు వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చాయి. బుధవారం కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ ప్రత్యేక ఆహ్వానితులు హాజరై గణనాథుడికి హారతి ఇచ్చి, తీర్థప్రసాదం స్వీకరించారు. మాజీ ఉప సర్పంచ్ బొల్లె జగన్ ఆహ్వానం మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు పూలదండి మైబూస్, కొల్లే ఈశ్వర్, మల్లయ్య, కార్యకర్తలు, భక్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## రైతుల నిర్ణయం ప్రశంసనీయం

### - మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూములు వదులుతున్న రైతులు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మక్తల్ %-% నారాయణపేట %-% కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం స్వచ్ఛందంగా తమ భూములను వదులుకోవడానికి నారాయణపేట జిల్లా రైతులు ముందుకు రావడం ప్రశంసనీయం అని జల సాధన సమితి జిల్లా కో-కన్వీనర్ హెచ్. నర్సింహా బుధవారం ప్రకటనలో తెలిపారు. రైతులు ఎకరాకు ?20 లక్షల నష్టపరిహారం చెల్లించిన పక్షంలో భూములు ఇవ్వడానికి సిద్ధమని అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. దేశ చరిత్రలో తొలిసారిగా రైతులు స్వయంగా ముందుకు వచ్చి మాకు సాగునీరు ఇవ్వండి %-% భూములు ఇస్తాం అని ప్రకటించిన ఘనత నారాయణపేట రైతులకే దక్కుతుందని నర్సింహా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి రైతుల కోరిక మేరకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల త్యాగం వల్ల వ్యక్తిగత నష్టం జరగినా, జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ పాదాభివందనాలు అర్పించారు. అలాగే ప్రభుత్వం, అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఎత్తిపోతల పనులు పూర్తి చేసి త్వరితగతిన సాగునీరు అందించాలని కోరారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ కలసిన బీజేపీ నేతలు



**రాజోలి మేజర్ న్యూస్:** రాజోలి మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ ప్రవీణ్ రెడ్డినీ బిజెపి రాజోలి మండల అధ్యక్షుడు శశి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా శేషికుమార్ మాట్లాడుతూ రాజోలి మండలం లో పలు సమస్యల గురించి ఎంపిడిఓకి వివరించారు మండల అధ్యక్షుడు కె శశికుమార్, జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, ఈసీ ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, కోశాధికారి రాజేష్, ఉపాధ్యక్షుడు కొంకతిరాము,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ కు చెందిన బోయ ఈద బుర్రన్న బుధవారం మృతి చెందడంతో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి విచారం వ్యక్తం చేసి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని పంపించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు మృతుని ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు జడ్పీటీసీ సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ సర్పంచ్ జయన్న గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి నాగరాజు, బలిజ యాదయ్య, వెంకట్ రాములు తదితరులు ఉన్నారు.

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి : డీఎస్పీ ఎన్ .లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రం లోని లైన్ వాడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా గణనాథు డునీ డీఎస్పీ నల్లపు లింగ య్య దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలను ప్రజలంతా సంతోషంగా, శాంతియుతంగా నిర్వహించు కోవాలని తెలిపారు. నిర్వాహకులు నందు నామాజీ, హన్మంతు రావు,శ్రీనివాస్,గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొ న్నారు

## ఘనంగా వినాయక నిమజ్జనం



**ఊట్కూర్ మేజర్ న్యూస్:** ఊట్కూర్ మండల పరిధిలోని సమస్తాపూర్ గ్రామంలో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. ఏడు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడిని గ్రామ వీధులలో భక్తులు ఊరేగించారు. యువత రంగులు చల్లి, డ్యాన్సులతో సందడి చేశారు. లడ్డూ ప్రసాదం వేలంలో గ్రామానికి చెందిన కుమ్మరి బనమ్మ రూ.11,600కు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో గణనాథుడిని నిమజ్జనం చేశారు.

## నారాయణపేటలో విద్యుత్ అంతరాయం ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రం లో గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి యంత్రం నాలుగు గంటల వరకు జిల్లా కేంద్రంలో ట్రీ కటింగ్ మరియు గణేష్ నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ శాఖ తరపున ప్రతి విద్యుత్తు స్తంభానికి విద్యుత్ ప్లగ్ లు అమర్చుతున్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ విద్యుత్ శాఖ ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి. ఉప కేంద్రంలో ఉన్న సివిల్ లైన్, చిల్డ్రన్ హాస్పిటల్, వీ.ఐ.పి. ఫీడర్, యాదగిరి రోడ్డు, సత్యసాయి ఫీడర్‌లలో తీగల వెంబడి ఉన్న ట్రీ కటింగ్ చేయనున్నందున పట్టణంలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. కావున ప్రజలు, వ్యాపారస్తులు అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## ఘనంగా వినాయకునికి పూజలు మహా నైవేద్యం



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామం లో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం చేపట్టడం జరిగింది. విగ్నేశ్వరా యూత్ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నప్రసాద దాత కద్దాలి పద్మమ్మ సాయిలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రవీందర్ రెడ్డి, భగవంతు గౌడ్, శేఖర్, పరామప్ప, నరేష్,వెంకటేష్, విష్ణు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పానుగంటి నరసింహకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన పానుగంటి నరసింహ హైదరాబాదులో టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తూ ఐదు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుడు నరసింహ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు, ఎంపీపీతో పాటు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ రాధ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్, గ్రామ నాయకులు నివాళులు అర్పించారు. సూర్య ప్రతాప్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయానికి వెండి కిరీటం వితరణ చేసిన వెంకటేష్ యాదవ్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మండల పరిధిలోని శ్రీకృష్ణ ఆలయానికి బుధవారం గొర్రెల సహకార సంఘం మాజీ చైర్మన్ కురుమూర్తి యాదవ్, కుమారుడు వెంకటేష్ యాదవ్ (ఎన్నారై) రూ. 1 లక్ష పైగా విలువ గల వెండి కిరీటాన్ని తయారు చేయించి శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి. ఎన్నారై వెంకటేష్ యాదవ్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ఆలయ కమిటీ సంఘం నాయకులు ఆయనను పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడు, మాజీ సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, చిన్న తిమ్మన్న యాదవ్, బాలకొండయ్య యాదవ్, సత్యం యాదవ్, తిరుపతయ్య యాదవ్,. పెండెం మన్యం యాదవ్, శంకర్ యాదవ్, నాకొండన్న యాదవ్, తిమ్మన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపుకు మరమ్మతు



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో శ్రీసాయిగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో రామాలయం ముందున్న చేతి పంపు చాలా రోజులుగా చెడిపోయి వృధాగా ఉన్న చేతి పంపును రిపేర్ చేయించి బాగు చేయించడం జరిగింది. దీనితో ఆ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయిరామ్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, వినోద్, అచ్యుత్, వినోద్, కళ్యాణ్, వినయ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక ఆరోగ్య పరీక్షలు




**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో మానసిక ఆరోగ్య పరీక్షల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ పుష్పలత, పి హెచ్ సి. డా రాముడు. మరియు జిల్లా మానసిక ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు మానసిక స్థితిపై పరీక్షా విధానం పెట్టడం జరిగింది. ఈ పరీక్షల్లో కొంతమంది విద్యార్థులకు వారి మానసిక స్థితిపై వారు రాసిన ఆన్సర్‌లపై మానసిక ఆరోగ్య బృందం ప్రతి ఒక్కరికి విడివిడిగా మానసిక కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. డాక్టర్ పుష్పలత, డాక్టర్ రాముడు, లక్ష్మారెడ్డి ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి స్పందన : యాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని లియాఫి ఆధ్వర్యంలో వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్‌లో బుదవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించడం సంతోషకరమని లియాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్, ప్రదాన కార్యదర్శి రాజశేఖర్, అన్నారు. యశోద హాస్పిటల్,శ్రీ నేత్రాలయ ఐ హాస్పిటల్ సంతోష్ నగర్ సంస్థ వారు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా లియాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్,ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా ప్రజల్లో ఆసుపత్రుల పట్ల స్పష్టమైన అవగాహన వస్తుందని చికిత్స పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో లియాఫి కోశాధికారి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు ఇందిరా మన్యం,డివిజన్ నాయకులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, శ్యాం సుందర్ గౌడ్,సత్యనారాయణ గౌడ్, జోనల్ నాయకులు నరేందర్ రెడ్డి, తిరుపతయ్య, ఎల్ఐసి బ్రాంచ్ అధికారులు బద్రి, బీసన్న, రామకృష్ణ, డెవలప్‌మెంట్ అఫీసర్లు శ్రీనివాసులు, రాందాసు, శ్యాంబాబు, మధుసూదన్, గోవిందు నాయక్,మరియు లియాఫి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్కు వచ్చేదాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మార్కెట్‌యార్డ్ సమావేశ మందిరంలో బుధవారం అచ్చంపేట వ్యవసాయం మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ ను మరింతగా అభివృద్ధి చేయడానికి వ్యవసాయ శాఖ మంత్రి దృశకు తీసుకెళ్లడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కు వచ్చేటటువంటి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి మార్కెట్ డైరెక్టర్లు, ట్రేడర్స్ , మార్కెట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## యూరియా తిప్పలు క్యూలో స్పృహ కోల్పోయిన మహిళా రైతు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు వద్ద యూరియా కోసం క్యూలో నిల్చున్న మహిళా రైతు స్పృహ కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.జప్తి సదగోడు గ్రామానికి చెందిన మొగిలి అనిత ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దాదాపు ఎనిమిది గంటలపాటు క్యూలో నిల్చోవడంతో సొమ్మ సిల్లి పడిపోయింది. వెంటనే పక్కనున్న రైతులు అప్రమత్తమై ఆమెకు నీరు తాగించి, కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అనంతరం ఆమెను ఉప్పునుంతల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రథమ చికిత్స అందించి, ఆమె కోలుకున్నట్లు తెలిపారు. రైతులకు ఒక్కొక్కరికి ఒక బస్తా యూరియా మాత్రమే అందించడం వల్ల తీవ్ర అసౌకర్యం కలుగుతోందని రైతు లు వాపోతున్నారు. ప్రతిసారీ స్టాక్ వచ్చినప్పుడు ఇదే పరిస్థితి. గంటల తరబ డి క్యూలో నిల్చోవాల్సి వస్తోంది, అనివారుఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా సరఫరా సజావుగా జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసం మైనస్టాక్ ను సమయానికి అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేశారు.

## గ్రామపాలన అధికారులకు ఈనెల 5న నియామక పత్రాలు అందజేస్తాం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా ప్రభుత్వం ఇటీవల కాలంలో నిర్వహించిన గ్రామ పాలన ఆఫీసర్స్ ఎగ్జామ్స్‌లో ఉత్తీర్ణులైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 5న నియామక పత్రాలను హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదగా అందజేసేందుకు జిల్లాలో ఉత్తీర్ణత సాధించిన లబ్ధిదారుల నియమక పత్రాలు ఇచ్చేందుకు సన్నహక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సిసిఎల్ ఉన్నతాధికారి లోకేష్ కుమార్ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని గ్రామ పాలన ఆఫీసర్స్ ఉత్తర్వుల నివేదిక పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 15 మండల పరిధిలో ఉన్న 228 గ్రామపంచాయతీల్లో 133 క్లస్టర్ ఉండగా అందులో 135 మంది ఎగ్జామ్స్ రాయగా... 109 మంది అభ్యర్థుల అర్హుల జాబితాను అధికారులు తయారు చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ పాలన ఆఫీసర్స్ లుగా 81 మందికి నియామక పత్రాలను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. అర్హులైన లబ్ధిదారులను హైదరాబాదుకు తీసుకెళ్ళేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పలువురు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ అభివృద్ధికి జగదీశ్వర్ రెడ్డి ప్రధాన భూమిక పోషించారు

### - ఎంపీ మల్లు రవి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ అభివృద్ధి కి కృషి చేసిన కొందరిలో స్వర్గీయ జగదీశ్వర్ రెడ్డి అగ్రగణ్యుడు అని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. నేడు జగదీశ్వర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ లోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో వారి విగ్రహాన్ని రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు ఆవిష్కరించనున్నారు మల్లు రవి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అభిమానులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి ఆదర్శప్రాయుడు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి ఎంతో సౌమ్యుడని ఆయన చెప్పారు. ఆయనతో 2004 నుంచి కూడా వ్యక్తిగతంగా పరిచయం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సందర్భంగా అప్పుడు వారు అధికార పక్షంలో ఉన్నప్పటికీ, ప్రతి పక్షంలో ఉండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడుతున్న మాకు అన్ని విధాలా సహకరించారని అన్నారు. పాలమూరు యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో కూడా ఆయన నాడు చూపిన చొరవ గొప్పదని అన్నారు. మహబూబ్ నగర్ అభివృద్ధి లో ఆయన ప్రముఖ పాత్ర పోషించారన్నారు. మహబూబ్‌నగర్‌లో పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని పోయేవారని, రాజకీయం చేసే అందరికీ ఆయన పెద్దన పాత్రపోషిం చారన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం నడిచి నిజమైన నివాళి అర్పిద్దామని ఆయన సూచించారు. రేపు జరిగే స్వర్గీయ జగదీశ్వర్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా భారిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పద్మావతి కాలనీ లోని గ్రీన్ బెల్ట్ దగ్గర జగదీశ్వర్ రెడ్డి విగ్రహావిష్కరణ చేసే ప్రదేశాన్ని వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిజె బెనహార్, అజ్మత్ అలి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

### - 2 కోట్ల 30 లక్షలతో హై స్కూల్ బాలుర వసతి గృహ శంకుస్థాపన



**లింగాల, మేజర్‌న్యూస్:** దేశభవిష్యత్ తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుం దన్న మాటలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఆచరణలో చూపుతోం దని, నాణ్యమైన విద్యా బోధనకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం లింగాలలో పీఎం జనమన్ పథకం కింద 2 కోట్ల 30 లక్షల నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర వసతి గృహా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని సమున్నత స్థాయిలో నిలిపేందుకు విద్యాశాఖకు అధిక ప్రాధాన్యతిసూ బడ్జెట్లో పెద్దపేట వేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సమస్య సాధనకై ప్రభుత్వం అమ్మఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు.పాఠశాలలు తెరిచిన రోజే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను అంద జేసింది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సుమారు రెండు దశాబ్దాలుగా పెండింగ్ ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేసిందన్నారు. జీవితకాలంలో ఒక్క ప్రమోషన్లే కుండానే ఉద్యోగ జీవితం ముగిసిపోతుందనే ఆందోళనతో ఉన్న వేలాదిమంది ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పదోన్నతులు ఎంతో ఉపశమనం కలిగించా యన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తు చేశారు. డీఎస్సీ చేపట్టి ఉపాధ్యాయుల నియామకాలను పూర్తి చేసిందన్నారు.ప్రతి పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులు ఉండడంతో తెలంగాణ వ్యాప్తంగా ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన సాగుతోందని అన్నారు.పాఠశాల విద్యను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, పర్యవేక్షణ కొరవడడంతో పాఠశాల విద్యా రంగం దెబ్బతిన్నదని విమర్శించారు. బాధ్యతాయుతమైన పర్యవేక్షణతోనే ప్రగతి ఉంటుందని భావించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని మండలాలకు మండల విద్యాధికారులను నియమించిం దన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్స్కు శ్రీకారం చుట్టారన్నారు. పాఠశాలలు వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి తెలంగాణ బిడ్డల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నట్టు వెల్లడించారు. విద్యార్థులు భవిష్యత్ మార్గనిర్దేశకులు అని, పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తుకు ఏర్పరచుకో వాలని సూచించారు. అనంతరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్య అందించడానికి, విద్యావ్యవస్థ పటిష్టానికి ఎనలేని కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగ పరుచుకొని చదువులో ప్రతి ఒక్కరు ఉన్నతంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బషీర్ అహ్మద్, మాజీ సింగిల్విండ్ అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

### - జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ, భద్రతాభావం కల్పించడం కోసం ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలతోపాటు మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లాయోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి నారాయణపేట జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించరు సత్యనారాయణ చౌరస్తా నుండి ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించి, గణేష్ మార్గం నుండి, అంబా భవాని టెంపుల్, మహంకాళి టెంపుల్, మాసు మల్లీ దర్గా, హజారీ హెూటల్, బార్పేట్, బువ్వమ్మ గుట్ట దర్గా, గుడ్ లక్ కమాన్, సరఫ్ బజార్, మెయిన్ చౌక్, గొడుగు గేరీ, ఓల్డ్ బస్టాండ్, ఆర్డిఓ ఆఫీస్ ఎస్పీ ఆఫీస్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఫ్లాగ్ మార్చ్ లో అదనపు ఎస్పీ రియాజ్ హూల్ హాక్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్,ఆర్ ఐ నరసింహ, ఎస్సైలు, టీఎస్‌పిఎస్ ప్లటున్స్, జిల్లా ఆర్మ్డు రిజర్వ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757